క్లుప్తంగా

మహిళా విభాగం కార్యదర్శికి సన్మానం

కనిగిరి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నియమితులైన తమ్మినేని సుజాత శ్రీరాంరెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌తో పాటు, నియోజకవర్గంలోని పలువు ప్రజా ప్రతినిధులు, నాయకులు స్థానిక వైఎస్సార్ భవన్‌లో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా తదితరులు న్నారు. అలాగే జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మా రెడ్డి, ఒమో గారామిరెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, శేషిరెడ్డి తదిత రులు తమ్మినేని సుజాతను సన్మానించారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



బలిజపాలెంలో పథకాల ప్రదర్శన బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

పామూరు: పథకాలు పొందిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్‌డీ కేవీఎల్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. బలిజపాలెం సచివాలయం పరిధిలో శుక్ర వారం సర్పంచ్ అన్నంగి రమణమ్మ అధ్యక్షతన ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కరణం వెంకట్రావు, మన్నం మాధవరావు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఖాదర్‌బా షా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జే.గోవిం దయ్య, సూరిపోగు మాల్యాద్రి, మూల కోటిరెడ్డి, వేముల రాంబాబు, మాటూరి కిషోర్, ఉంగరాల రమణయ్య, ఒంటేల ప్రసాద్, కొప్పల్లి నాగరాజు, యం.కొండల రావు, తాళ్ల నాగేశ్వరరావు, చప్పిడి మాలకొం డరాయుడు, గంగశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షాబ్జీ కృషి ఎనలేనిది



ఎమ్మెల్సీ షాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సీఎస్‌పురం (పామూరు): ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ చేసిన కృషి ఎనలేనిదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అరి యారం సురేష్, జె.వెంకట్రావు, పాదుషా అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ మృతి చెందారు. ఈ సంద ర్భంగా స్థానిక పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు నివాళులర్పించారు. జి.శ్రీనివాసులు, హస్తి వీరాంజనేయులు, సాం బశివరావు, నాగేంద్రరావు, కే.వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు దీప్తి, ప్రవీణ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కందుకూరు: తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ తపాల కేంద్ర ఉద్యోగ సంఘాలైన ఎన్‌యూజీ డీఎస్, ఏఐజీడీఎస్‌యూ నాయకులు తిరుమల శెట్టి నరశింగరావు, పాకల మాధవరావు, ఉన్నం వాణి అన్నారు.దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక పోస్టాఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఏడో వేతన కమిటీలో అమలు కాని అంశాలను వెంటనే అమలు చేయాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవీఎస్‌వీ ప్రసాద్, డి. పద్మావతి, జి. మహేష్, వి. భువనేశ్వరి, పి. రామ్మోహ న్‌రావు, బాబ్‌జాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశాలు

సింగరాయకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ కట్టా శోభా రాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా తెలిపారు. అలాగే మర్రిపూడి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అధ్య క్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.సుదీప తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొ నాలని ఎంపీడీఓలు సూచించారు.

దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ఉండాలి

కనిగిరి రూరల్: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆర్డీఓ పి. జాన్ ఇర్విన్, డీఎస్పీ ఆర్. రామరాజు అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని శ్రీ సాయి కృష్ణా దివ్యాం గుల సంక్షేమ సంఘం నూతన ఆశ్రమాన్ని శుక్ర వారం ప్రారంభించారు. సంఘ అధ్యక్షుడు డి. నరసయ్య, సీఐ శివరామకృష్ణా రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి గయాజ్, కవి కొండ్రెడ్డి వెంకటే శ్వరరెడ్డి, ప్రతాప్, ఎస్‌కే నాగూర్‌బీ, ఎం. భారతి పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషం



వెలిగండ్ల: బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: ప్రభుత్వం నుంచి ప్రజలు పొందిన లబ్ధిని వివరించడంతోపాటు సమస్యలను తెలు సుకుని పరిష్కరించేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యా దవ్ అన్నారు. రామగోపాలపురం పంచాయతీలో శుక్రవారం గడప గడపకూ మనప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే బుర్రాను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎంపీటీసీ సభ్యుడు టి.మేరి పుష్ప గజ్జల వెంకటరెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, దాదా కుమారిలక్ష్మి, కె.పద్మావ తి, వై.నాగూర్ యాదవ్, కె.వెంకట్రామయ్య, బొబ్బ వెంకటరెడ్డి, టి.నాని, జేమ్స్, గంజి రవీంద్ర, ఎలికే రమణయ్య పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలను అంది స్తున్నట్లు ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెం బర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం పట్టణంలోని 13వ వార్డుకు చెందిన వల్లెపు రామాంజనేయులు (క్వారీ రాము)కు రూ. 90 వేలు సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వాన ఖాలక్, వైస్ చైర్మన్ ఆర్. ఎస్. రంగనాయకులరెడ్డి, మాజీ ఎంపీ టీసీలు ఎస్‌కే జిలానీ, ఎస్ఎన్ రసూల్, బొట్టు శ్రీను, వేల్పుల వెంకటేశ్వర్లు, పి. అరుణోధర్, జి. అబ్రహం లింకన్, దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, మస్సూర్, డాక్టర్ రసూల్, ఎల్ఐసీ నారా యణ, నాగూర్ వలి, శ్రీ హరిరెడ్డి, వల్లెపు దిలీప్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అమరజీవి

● ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

కందుకూరు: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణా లనే ప్రణంగా పెట్టిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే దేశ వ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తెర పైకి వచ్చిందని, దీనిలో భాగంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైందని వివరించారు. కుమ్మర బ్రహ్మయ్య, గం గవరపు వెంకట్రావ్, మురారిశెట్టి శ్రీకాంత్, మోదడుగు వెంకట నరశింహరావు, అల్లూరయ్య, రహీం తది తరులు పాల్గొన్నారు.

త్యాగజీవి

ఆంధ్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల్లో హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని పలువురు ఆర్య వైశ్య నాయకులన్నారు. శుక్రవారం పెద్దబజార్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. మురారిశెట్టి శ్రీకాంత్, డాక్టర్ తన్నీరు మల్లిఖార్జున రావు, కొత్త వెంకటేశ్వర్లు, మరారిశెట్టి స్వామి, యాదాల శ్రీనివాసులు, మోదడుగు నరసింహం, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కందగడ్ల వెంకటేశ్వర్లు, కాకుమాని ప్రవీణ్‌కుమార్, అల్లూరయ్య, మద్దాలి వెం కటనాగరాజు, ఒరుగంటి శంకర్, బొగ్గవరపు నరసిం హం, శ్రీను, కనుమర్లపూడి మురళి, చేగు శేషారావు, కోటా వెంకటేశ్వర్లు, చీదెండ్ల సోమశేఖర్, అప్పల గుప్తా, నేరెళ్ల వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: మండలంలోని ఓగూరు గ్రామం వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం , ఉద్యాన కళాశాలలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ డీన్ ఇన్‌చార్జీ వి.విజయభాస్కర్, విద్యార్థి వ్యవహారాల అధికారి ఎం.కోమలి పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ భవన్‌లో, రామలయం వీధిలో విగ్రహానికి నివాళుల ర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం



కందుకూరు: పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకు లరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్. మాణిక్యరావు, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, తమ్మినేని సుజాత, దేవకి వెంకటేశ్వర్లు, మాదాల సూరిబాబు, మాదాల సుబ్బారావు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, దేవరాజ్, పండ్ల ఖాదర్, పాత కొట్టు రమణారెడ్డి, కంటు గురవయ్య, మన్సూర్, నక్కా రామకృష్ణా, రాజా, మల్లెల యాకోబు, నాగూర్‌వలి, బొట్టు శ్రీను, సయ్యద్ నాయబ్ రసూల్, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, డాక్టర్ రసూల్, మాలీ యాదవ్, శ్రీను పాల్గొన్నారు. పీర్లమస్తాన్‌వలి, పచ్చవ శేఖర్, నారాయణ, నాయబ్ రసూల్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉలవపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జిలానీ భాషా, అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించారు. పోకూరి శ్రీధర్, గుప్తాతో పాటు జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గుడ్లూరు: స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహా నికి కొత్తూరు శ్రీనివాసులు, ఇన్నమూరి గరటయ్య, చిన్న, ఇన్నమూరి సుధాకర్ నివాళులర్పించారు. అనం తరం అల్పాహారం పంపిణీ చేశారు.

పామూరు: స్వాతంత్ర్య సమరయోధులు అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గం గసాని హుసేన్‌రెడ్డి పేర్కొన్నారు.యాదాల వెంకట సాయికిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంవద్ద, వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అమరజీవికి ఘనంగా నివాళులర్పిం చారు. యాదాల సాయికిరణ్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఖాదర్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, హాజీగౌస్, శ్రీరాం శ్రీనివాసులు, నీరుకట్టు నాయబ్ రసూల్, సలీం, గుర్రం వెంకటేశ్వర్లు, పోతల రమేష్, నాయబ్‌రసూల్, గడ్డం నారాయణరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, పి.యోగీశ్వరరెడ్డి, వి.బాలబ్రహ్మాచారి, పాలేటి ప్రేమ్, ఎలికా అచ్చయ్య, పబ్బతి సూరి, మితి కాల బాలక్రిష్ణ పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం అమరజీవి పొట్టిశ్రీ రాములు 51వ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రంథపాల కుడు బి. కోటేశ్వరరావు వారి చిత్రపటాలకు నివాళుల ర్పించి, వారి ఖ్యాతి గురించి ప్రజలకు వివరించారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సింగరాయకొండ: పొట్టిశ్రీరాములు, పటేల్ వర్ధంతి



కందుకూరు: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు



ఓగూరులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ...



ఉలవపాడులో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు



పామూరు: విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గుడ్లూరులో పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



అనకర్లపూడి అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్లు పరిశీలిస్తున్న తహసీల్దార్



పాలేటిపాడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం అనకర్లపూడి గ్రామ పంచాయతీలోని మూడు అం గన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ శిం గారావు తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి ఉండటంతో సర్పంచ్ వేముల ధన లక్ష్మి, గ్రామ పెద్దల సమక్షంలో తాళాలు తెరిచి కేంద్రంలోని రిజిష్టర్లు తనిఖీ చేశారు. స్టాక్ వివ రాలు నమోదు చేసుకున్నామని, రిజిస్టర్లు అప్ప గించిన తర్వాత సక్రమంగా నమోదు చేశారో లేదో పరిశీలిస్తామని స్పష్టం చేశారు. మండలం లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, వీఆర్‌ఓ ఆధ్వర్యంలో తనిఖీ చేసి, స్టాక్ వివరాలు నమోదు చేసినట్లు చెప్పారు.

జరుగుమల్లి: మండలం పరిధిలోని పాలేటిపాడు, తూమాడులో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీఓ కె.జలజాక్షి శుక్రవారం తనిఖీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలోని 48 అంగన్‌వాడీ సెంటర్లకు సచివాలయ సిబ్బందిని అటాచ్ చేశామని తెలిపారు. లబ్ధిదారులకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.



రశీదుపురం ఎస్సీ కాలనీలో అంగన్ వాడీ కేంద్రం తెరచిన మహిళా పోలీసు

అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం

హనుమంతునిపాడు: మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెతో మూతబడిన 68 అంగ్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో సచివాల యాల సిబ్బంది, మహిళా పోలీసులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తాళాలు తీసి కేంద్రాలు ప్రారంభించారు. కొన్ని చోట్ల అధి కారులు తాళాలు పగుల గొట్టి తెరచారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ కేవీ క్రిష్టారావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 68 అంగన్ వాడీ కేంద్రాలను ప్రారంభించామన్నారు.

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోండి

గుడ్లూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వీఓ పీఆర్డీ వెంకటేశ్వరరావు అన్నారు. చెమిడిదిపాడు, స్వర్ణాజీపురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శుక్రవారం నిర్వహించారు. ఏఓ రవికుమార్, జేఈ రాజశేఖర్, సర్పంచ్ చిత్తారి హైమావతి మల్లిఖార్జున, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో చీడపీడల నివారణ

కందుకూరు: పొగాకు సాగులో సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టడం వల్ల పంటలో వచ్చే అనేక చీడపీడ లను నివారించవచ్చునని రెండో వేలం కేంద్రం నిర్వ హణాధికారి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో పొగాకు సాగులో యాజమాన్య పద్ధతు లపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర, జీపీఐ మేనేజర్ రవి, శ్రీరామాంజ నేయులు పాల్గొన్నారు.

వీవీపాలెం: పంట వేసిన ప్రతి రైతు ఇ- క్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి వెంకట స్వామి తెలిపారు. శుక్రవారం వెంగళాయపల్లి ఆర్‌బీకే పరి ధిలో ఇ- క్రాప్ జరుగుతున్న తీరును పరిశీలించారు.రై తులు, ఆర్‌బీకే సిబ్బంది తదితరులున్నారు.

పామూరు: జొన్నపైరును ఆశించిన కత్తెర పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయశాఖాధికారి కంచం రాధ అన్నారు. శుక్రవారం మండలంలోని బొట్లగూడూరు ఆర్బీకే పరిధిలో సాగుచేసిన తెల్లజొన్న, పచ్చజొన్న పైర్లను పరిశీలించారు. వీఏఏ ఎ.హరిక్రిష్టారెడ్డి, పాల్గొ న్నారు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ

అనుబంధ కమిటీల నియామకం

కనిగిరి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ అనుబంధ కమిటీల జాబితాను పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది.

బీసీ విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా యర్రబోయిన నాగూర్, కార్య దర్శులుగా మన్నం మాలకొండయ్య, ద్రోణాదుల చెంచులు. జాయింట్ సెక్రటరీగా శెట్టిపల్లి కొం డయ్య, మండ్లా వెంకటేశ్వర్లు.

మహిళా విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా పాపనబోయిన కోటమ్మ, కార్యదర్శులుగా డి. సత్యావతి, కాపుశెట్టి దీప. జాయింట్ సెక్రటరీలుగా అనంత భాగ్యమ్మ, రెక్కల అనిత.

మైనార్టీ విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా ఎస్‌కే బారాషాహిద్, సెక్రటరీ లుగా ఎస్‌కే రహీం, ఎస్‌కే షరీఫ్. జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కే బుడేసా, ఎస్‌కే పీర్ హుస్సేన్‌లు.

పంచాయతీ రాజ్ విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి. సెక్ర టరీలుగా ధనెంకుల శ్రీనివాసులు, నాలి నారా యణ. జాయింట్ కార్యదర్శులు ఆకు తోట ప్రతాప్, కందుల శివరామిరెడ్డి.

ఎస్సీ సెల్ విభాగం కమిటీ: జనరల్ కార్యదర్శిగా –మల్లెల యాకోబు. కార్యద ర్శులుగా పోతుల రమేష్, దమ్ము కేశవ. జాయింట్ కార్యదర్శులుగా గంటా ప్రశాంత్ కుమార్, బి. జాన్ బాబు.

విద్యార్థి విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా పీకేపీ అఖిల్. కార్యదర్శులుగా యు. నవీన్, టి. నారాయణరెడ్డి. జాయింట్ సెక్ర టరీలుగా ఎన్. సామ్రాట్, ఎలిక పాటి స్టాలిన్.

ప్రచార విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా –దాదిరెడ్డి మాలకొండారెడ్డి. సెక్రటరీలుగా మోర బోయిన మహేంద్ర, కత్తి కిషోర్ బాబు. జాయింట్ కార్యదర్శులుగా కోలా గురవయ్య, మాచర్ల నవీన్ కుమార్.

వాణిజ్య విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా బాదం సత్యం. కార్యదర్శు లుగా దర్శి సుబ్రహ్మణ్యం, పొట్లూరి లక్ష్మీ నారా యణ. జాయింట్ కార్యదర్శులుగా పాశం బాలిరెడ్డి, చెక్క బాలచెన్నయ్య.

దివ్యాంగుల విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా వేగినాటి వెంకట సుబ్బారెడ్డి. కార్యదర్శులుగా పెద్దిరెడ్డి వెంగళ్ రెడ్డి, ఎస్‌కే ఖాజాపీరా. జాయింట్ కార్యదర్శులు ఈదా జోహాన్ వర్దన్, జి. సురేష్.

వీవర్స్ విభాగం కమిటీ: జనరల్ కార్యదర్శిగా అన్ని శెట్టి శ్రీ కృష్ణ. కార్యద ర్శులుగా వట్టివేళ్ల రాంబాబు, శిగా కృష్ణారావు, జాయింట్ సెక్రటరీలుగా చందు మల్లికార్జున, గాలి వెంకటేశ్వర్లు.

యూత్ విభాగం కమిటీ: జనరల్ సెక్రటరీగా దేవకి రాజీవ్. సెక్రటరీలుగా ధనెంకుల నాగేంద్రబాబు, చల్లా శివయ్య. జాయిం ట్ సెక్రటరీలుగా కేతినేని శ్రీనివాసులు, ఐ. వినోద్.

కొండపి నియోజకవర్గం

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ విభాగ కమిటీలో కొండపి నియోజకవర్గానికి చెం దిన పలువురికి కీలక పదవులు లభించాయి. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది.

- జిల్లా బీసీ సెల్ విభాగం జనరల్ సెక్రటరీగా తన్నీరు వీరనారాయణ, సెక్రటరీలుగా షేక్ సుల్తాన్ బాషా, వేమవరపు బ్రహ్మయ్య, జాయింట్ సెక్రటరీ లుగా వంగపాటి రామకృష్ణ, కళ్లగుంట శ్రీనివాసరా వును నియమించారు.
- జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీగా డాకా విజయలక్ష్మి, సెక్రటరీలుగా పిట్టా అనిత, బచ్చల జయమ్మ, జాయింట్ సెక్రటరీలుగా విన్న కోట కుమారి, ఎం.శ్రీదేవిని నియమించారు.
- జిల్లా మైనారిటీ సెల్ విభాగం జనరల్ సెక్రట రీగా షేక్ కరీం బాషా, సెక్రటరీగా షేక్ వెంకటే శ్వర్లు, పఠాన్ రియాజ్, జాయింట్ సెక్రటరీగా షేక్ నౌషాద్ బాషా, షేక్ మస్తాన్ వలీ, షేక్ మస్తాన్ నియమితులయ్యారు.
- జిల్లా పంచాయతీ రాజ్ విభాగం జనరల్ సెక్ర టరీగా చుండి శ్రీనివాసరావు, సెక్రటరీగా ఈదర శ్రీనివాసరావు, అన్నెం మహేష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా గొబ్బూరి వెంకటేశ్వర రాజు, మల్లవ రపు కృష్ణారెడ్డి నియమితులయ్యారు.
- జిల్లా ప్రచార విభాగం అధ్యక్షునిగా చింతపల్లి హరిబాబు, ఉపాధ్యక్షునిగా కొమ్మలపాటి మదన మనోహరరావు, జనరల్ సెక్రటరీగా గుడాలి గౌరి శర్మ, సెక్రటరీలుగా వలివర్తి శ్రీనివాసరావు, మన్నం వెంకయ్య, సనగర కోటేశ్వరరావు, గౌరవరపు నాగే శ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా కొండూరి ప్రశాంత్‌రెడ్డి, పెరుగు కోటేశ్వరరావు, వేరెళ్ల శ్రీను, జిల్లా చంద్రశేఖర్, ఉండవల్లి నరేష్ నియమితుల య్యారు.
- జిల్లా ఎస్సీ సెల్ విభాగం జనరల్ సెక్రటరీగా యరమాల సుబ్బారావు, సెక్రటరీగా కొమ్ము కోటేశ్వరరావు, నూతలపాటి అశోక్, జాయింట్ సెక్రటరీగా వర్ల కోటేశ్వరరావు, జి. చంద్రశేఖర్.
- జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా బద్ది పూడి సురేష్, సెక్రటరీగా శిఖా సుదర్శన, మాల పాటి అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా తలపు రెడ్డి అమర్నాథ్‌రెడ్డి, చందాల చంద్రశేఖర్ నియ మితులయ్యారు.
- జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీగా గాదంశెట్టి విజయకుమార్, సెక్రటరీగా పేరూరి కమలాకర్ రావు, సోము సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా పాదర్తి వెంకట సుమన్, కొణిజేటి మణి కంఠ నియమితులయ్యారు.
- జిల్లా వికలాంగుల విభాగం జనరల్ సెక్రట రీగా పి. శ్రీనివాసరావు, సెక్రటరీగా పాలేటి వెం కట్రావు, సన్నెబోయిన నాగేశ్వరరావు, సవలం శం కర్, ఉయ్యాల నాగమణి నియమితులయ్యారు.
- జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా చుండూరి సురేష్, సెక్రటరీగా అలికేపల్లి వెంకట్ రెడ్డి, కటారి విజయ్, జాయింట్ సెక్రటరీగా రోషన్, రాజాల వీరనారాయణ రెడ్డి నియమితులయ్యారు.

శీలం రాముకు ఘన సన్మానం



డాక్టర్ బత్తుల, శీలం రామును సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమితులైన శీలం రామును శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. స్థానిక డాక్టర్ శివరామిరెడ్డి హాస్పి టల్ ఆవరణలోని కార్యాలయంలో శీలం రాము, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరిం చారు. శీలం రాము మాట్లాడుతూ.. తనకు పదవి రావడానికి సహకరించిన డాక్టర్ బత్తులకు కృతజ్ఞ తలు తెలిపారు. చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెం కన్న, కొక్కిలిగడ్డ హనుమంతరావు, షేక్ నౌషాద్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సుదర్శి వెంకట్రావు, షేక్ అల్లాభక్షు, యానాది పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి



హనుమంతునిపాడు: మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ గాయం సావిత్రి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన మండల పరి షత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. రైతులకు విద్యుత్ సమస్య లపై తలెత్తకుండా చూడాలని.. త్వరత గతిన సచి వాలయాలు, ఆబీకేలు, హెల్త్ సెంటర్లు పూర్తిచేయిం చాలని ప్రజాప్రతినిధులు కోరారు. కంభం–కనిగిరి రోడ్డులో గుంతలు కూడా పూడ్చలేదని ఆర్అండ్‌బీ అధికారులను ఉడుముల వెంకటసుబ్బయ్య, తాని గుండాల తిరుపతరెడ్డి, సర్పంచ్‌లు గాయం రామి క్రిష్టారెడ్డి నిదీశారు. ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ రామక్రిష్టారెడ్డి, ఎంపీటీసీ తిరుపతరెడ్డి పలు సమస్యలపై ధ్వజమెత్తారు. లింగంగుట్ల సర్పంచ్ మద్ది రత్తాలు, ఎంపీటీసీ బెంజ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ కేవీ క్రిష్టారావు, తహసీల్దార్ పుల్లారావు, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమేన్, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మండల కేంద్ర సర్పంచ్ కత్తిరాజా రావు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సాల్మన్‌రాజు నియామకంపై హర్షం



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ ఏసురత్నం

పామూరు: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మ న్‌గా సీహెచ్ సాల్మన్‌రాజు నియామకంపట్ల మండల ఎస్సీ సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు. శుక్ర వారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘాల సమావేశంలో వైస్ ఎంపీపీ గంధం ఏసు రత్నం మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల పక్షపాతి అన్నారు. ఎస్సీకి కనిగిరి ఏఎంసీ చైర్మన్ కేటాయించడమే దీనికి నిదర్శ నమన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాద వ్‌కు, పార్టీ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జొన్నలగడ్డ గోవిందయ్య, సూరిపోగు మాల్యాద్రి, శ్రీరాం శ్రీను, గంధం భాస్కర్, పోతల రమేష్, పాలేటి ప్రేమ్‌కుమార్, పాల్, గంధం చార్లెస్, గంధం కాలేబు, బద్దిపూడి జ్యోతిరాజు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో పంట దిగుబడిలో వృద్ధి



బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తున్న ఐసీఆర్పీ శృతి

టంగుటూరు: విత్తన శుద్ధి చేయడం వల్ల నేల, విత్తనం ద్వారా తొలిదశలో ఆశించే తెగుళ్లను అరిక ట్టవచ్చని ప్రకృతి వ్యవసాయశాఖాధికారి వెంక ట్రావు పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమ నూరు గ్రామంలో రైతు శేఖర్‌కు చెందిన 3 ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో శనగ పం డించేందుకు ఆసక్తి చూపారు. ఈ నేపథ్యంలో శుక్ర వారం బీజామృతం తయారు చేసి శనగ విత్తనా లను శుద్ధి చేశారు. ఐసీఆర్పీ శృతి మాట్లాడుతూ.. బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల విత్తిన 15 రోజుల వరకు ఎటువంటి చీడపురుగులు దరిచే రకుండా నివారిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన శనగలను మార్కెట్ ధర కంటే 10 శాతం అధికంగా చెల్లించి టీటీడీ కొనుగోలు చేస్తోందని రైతులకు అవగాహన కల్పించారు.